# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 06
పేజీలు : 08 | వెల: రూ.5/-

గురువారం
సెప్టెంబర్ 12, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## సీతారాం ఏచూరి కన్నుమూత

- ఊపిరి తిత్తుల్లో ఇన్ ఫెక్షన్ తో మృతి
- కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం
- మంత్రి సురేఖ, పలువురు నేతలతో పాటు వరంగల్ వాయిస్ యాజమాన్యం సంతాపం

8లో..





# విధేయం.. మధుసూదనం

వివరములు2లో..



- 'సిరికొండ'కు మండలి విపక్ష నేత హోదా..
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కిన గౌరవం

## నమ్మకానికి పట్టం..

అక్కర కాదు ముఖ్యం.. అందలం కాదు శాశ్వతం..నమ్మామంటే నరకాన్నైనా నవ్వుతూ స్వీకరించాలి..నడక కలిపామంటే నిప్పుల్లోనైనా ఆపక సాగాలి..స్నేహం ఓ వరంగా.. సమస్యలో భరోసాగా సాగే వదలని బంధమే సిరికొండ మధుసూదనాచారి వ్యక్తిత్వం. విధేయతకు ఆయన పర్యాయం. దోస్తానికి అసలు అర్థం. కేసీఆర్ తోడుగా.. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో సహచరుడిగా, కష్టాల్లో ధైర్యంగా, ఒంటరితనమైన ప్రయాణంలో వీడని నీడగా సాగారు. అందుకే ఆయనంటే పెద్దాయనకు ఓ ప్రత్యేకం. తనకిచ్చే నమ్మకానికెప్పుడు ద్రోహం కాకుండా, సిరికొండను వెంటే తీసుకెళ్ళుతున్న గొప్పతనం. పార్టీ మొత్తం ఆందోళనలో ఉన్నా కూడా పదునైన ఆలోచనతో ఒడ్డెక్కించే మధుసూదనుడి మేధకు కేసీఆర్ మళ్ళీ పట్టం కట్టారు. శాసన మండలిలో స్పెషల్ పర్సన్ గా, ప్రతిపక్షం నుంచి ఉన్నాడు చూడు మా వీరుడు అనేలా అవకాశం ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి సభాపతిగా మధుసూదనాచారికి అతి కీలకమైన బాధ్యతలు అప్పగించిన కేసీఆర్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ మండలి విపక్ష నేత హోదాను అప్పగించి తన మిత్రబంధాన్ని చాటుకున్నారు. కాకతాళీయమో మరేమో గానీ అటు కేసీఆర్, ఇటు సిరికొండ.. ఇద్దరూ ఒకే అడుగుగా, ఒకే ఒరవడిగా సమ బాధ్యతలు నిర్వర్తించడం మరో విశేషం.

- వరంగల్ వాయిస్, వరంగల్



## గణేష్ నిమజ్జనానికి సకల ఏర్పాట్లు

ప్రదేశాలను పరిశీలించిన సీపీ, కలెక్టర్

8లో..



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

## నిమజ్జనానికి వేళాయే..

ఐదు రోజులపాటు భక్తి శ్రద్ధలతో కొలిచిన గణపయ్యను అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్లు, మేళ తాళాలతో సాగనంపుతున్నారు. గురువారం నగరంలోని 40వ డివిజన్ ఉర్సు చెరువులో పలువురు గణనాధులను నిమజ్జనం చేసినట్లు స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. సోమవారం అధిక సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరుగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు, క్రేన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కావాల్సిన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ లింగాల కుమారస్వామి, జవాన్లు ప్రశాంత్, రంజిత్ తదిలరులు పల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, వరంగల్



# విధేయం.. మధుసూదనం








గడ్డం కేశవమూర్తి

- **నమ్మకానికి పట్టం..**
- **'సిరికొండ'కు మండలి విపక్ష నేత హోదా..**
- **ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కిన గౌరవం**

**మొట్ట మొదటి తెలంగాణ సీఎం చంద్రుడైతే.. తొలి సభా పతి మధుసూదనుడు. అలాగే మొదటి సారి ప్రతిపక్ష హోదాలో శాశనసభలో లీడర్ గా కేసీఆర్ అయితే పెద్దల సభలో సిరికొండ. ఇలా చెప్పుకుంటూ పోతే విధేయుడు సిరికొండకు ఉద్యమ పార్టీ అధినేత మొదటి నుంచి వెంటేసుకుంటునట్టే. అలా అనడం కంటే నమ్మిన మనిషిగా మధుసూదనాచారి కే సీ ఆర్ ఆలోచనల ప్రకారం నడుస్తూ.. పార్టీ సేవలో తరిస్తున్నాడని చెప్పాలి. అయితే 'చారి సాబ్'కు మండలిలో ప్రతిపక్ష హోదా లభించడంపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన 'ఆత్మ'గా భావించే వారంతా సంబురాలు చేసుకుంటున్నారు. కేబినెట్ హోదా కలిగిన మండలి విపక్ష నేతగా చారి రాణిస్తారని, అందరి మన్ననలను పొందుతారని ఆయన వర్గీయులు ప్రకటిస్తున్నారు.**

## ప్రజా దీవనలే..

ప్రజా దీవనలే 'సిరి'సంపదలుగా, వారి కష్టాలకు కొండంత అండగా, అనునిత్యం జనం కోసమే పరితపించే జన నేతగా మధుసూదనాచారికి ప్రత్యేక గుర్తింపు ఉంది. పదవి ముఖ్యం కాదు.. కర్తవ్యం ప్రధానమని భావించే వ్యక్తిత్వం ఆయనది. పదవిలో ఉన్నప్పుడు పొంగిపోవడం.. పదవి లేనప్పుడు కుంగిపోయే స్వభావం అస్సలే కాదు. ప్రజలే దేవుళ్లుగా..వారికి సేవ చేయడమే తన ప్రధమ కర్తవ్యంగా భావించడమే చారి విజయానికి బాటలు వేస్తున్నాయి. మదన్నా అంటే నేనున్నానంటూ కేసీఆరే దేవునిగా భావించే నిగర్వి మధుసూదనాచారి.

## ఉద్యమంలో చురుకుగా..

పూర్వ వరంగల్ జిల్లా పరకాల మండలం నర్సక్కపల్లె గ్రామంలో విశ్వబ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన చారి సాబ్ తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని స్థానికంగానే పూర్తి చేశారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, సీకేఎం కళాశాలలో డిగ్రీ, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆంగ్లంతోపాటు ఐఆర్ పీఎం పీజీ డిప్లొమా కోర్సు పూర్తి చేశారు. చదువుకుంటున్న రోజుల్లోనే విద్యార్థి సంఘాల మధ్య ఐక్యత, సమన్వయానికి ఆయన విశేష కృషి చేశారు.



## నిగర్వి..

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే మనస్తత్వం కలిగిన చారిసాబ్ రాజకీయ ప్రస్థానంలో హేమాహేమీల్లాంటి ప్రత్యర్థులను సైతం ఒంటిచేత్తో నిలవరించిన ఘనత ఉంది. రాజకీయాల్లో అతి తక్కువ మందికి మాత్రమే లభించే అరుదైన అదృష్టం ఆయనకు దక్కింది. తెలుగు వాళ్లకు సంబంధించి ఇద్దరు మహా వ్యక్తుల అంతరంగిక కార్యదర్శిగా పనిచేసే అవకాశం అయనకు లభించింది. అందులో ఒకరు ఎన్టీఆర్ అయితే రెండో వ్యక్తి తెలంగాణ ఉద్యమ సారధి కె.చంద్రశేఖర్ రావు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో చారి కీలకపాత్ర పోషించారు. మొదటి నుంచి కేసీఆర్ వెంటే నడిచారు. మనిషిగా ఎదగడానికి తల్లిదండ్రులు ప్రేరణ అందిస్తే..రాజకీయాల్లో రాణించడానికి కేసీఆర్ స్ఫూర్తినిచ్చారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టక ముందునుంచే ఆయనతో కలిసి పనిచేశారు. ఇప్పటివరకు తెలంగాణ తొలి స్పీకర్ గా గుర్తింపు పొందిన మధుసూదనాచారి మండలి విపక్ష నేత హోదాలోనూ ప్రత్యేకతను చాటుకుంటారని అందరూ భావిస్తున్నారు.









## బయోడేటా..

పూర్తి పేరు : సిరికొండ మధుసూదనా చారి
జననం : 13 అక్టోబర్ 1956
తల్లిదండ్రులు : వెంకటలక్ష్మి–వెంకటనర్సయ్య
స్వగ్రామం : పూర్వ వరంగల్ జిల్లా పరకాల మండలం నర్సక్కపల్లె గ్రామం
చదువు : ప్రాథమిక విద్య, నర్సక్కపల్లె
ఇంటర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరకాల
డిగ్రీ : సీకేఎం కళాశాల, వరంగల్
పీజీ : కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆంగ్లం, పీజీ డిప్లొమా ఇన్ ఐఆర్ పిఎం
వివాహం : 18 మార్చి 1976
భార్య : ఉమాదేవి
కుమారులు : ప్రదీప్, ప్రశాంత్, క్రాంతి






## రాజకీయ ప్రస్థానం..

**తన 26వ ఏట 1982 రాజకీయ ప్రస్థానం ప్రారంభం**

- **1994లో శాయంపేట ఎమ్మెల్యేగా తొలి విజయం**
- **2001నుంచి కేసీఆర్ వెంట ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర**
- **2014లో భూపాలపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం**
- **10 జూన్ 2014లో తెలంగాణ తొలి స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక**
- **2021 నవంబర్ లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియామకం**



## విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 32వ డివిజన్ లో శ్రీ ఆకారపు వీరలక్ష్మి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వలబోజు శ్రీనివాస్ ఉమా దంపతుల చేత టై, బెల్టు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మా రవి పాల్గొని ఇలాంటి మంచి కార్యక్రమాలను చేస్తున్నందుకు శ్రీనివాస్ ఉమా దంపతులను అభినందించారు. ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాల్లో అప్రమత్తతే మేలు



**వరంగల్ వాయిస్, పరకాల :** అప్రమత్తతే మేలు.. తల్లిదండ్రులకు శోకాన్ని మిగిల్చొద్దని పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు అన్నారు. పరకాల నియోజకవర్గంలోని ప్రజలకు వినాయక చవితి ఐదోరోజు నిమజ్జనం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేత కాళీప్రసాద్‌రావు గురువారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈతరాని వారు చెరువులు, కాల్వల్లో దిగరాదని, దూరకూడదన్నారు. ఏదైనా జరిగితే వారి తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగల్చవద్దన్నారు. ఉత్సాహంతో వాహనాలు ఎక్కుతూ దిగేవారిని నియంత్రించాలని కోరారు. నిమజ్జనానికి వెళ్లేదారిలో విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిమజ్జనానికి వెళ్లాలని సూచించారు. చిన్న పిల్లలు, యువకులను పెద్దలు కనిపెడుతూ ఉండాలని కోరారు. ఊరేగింపు సమయంలో వాహనాలు నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బీసీ కులగణనకు బీఆర్ఎస్, బీజేపీలు వ్యతిరేకమా అనుకూలమా స్పష్టం చేయాలి

### జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** బీసీ కులగణన స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రం నలుమూలల చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్, బీజేపీల అగ్ర నేతలు ఈ ఒక్క విషయం పైన ఎందుకు మాట్లాడడం లేదో స్పష్టతనివ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు, బీసీ నేత సాయిలి ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న మీకు 56శాతం ఉన్న బీసీల రాజకీయంగా ఆర్థికంగా వెనుకబాటు విషయంపై మాట్లాడాలంటే భయం ఎందుకు, వ్యతిరేకమైతే వ్యతిరేకమని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై మాట్లాడకుండా ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెడుతుంటే సంతోషపడేది పోయి రైతులను, ప్రజలను తప్పుదారి పట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా బీసీల పట్ల మొండి వైఖరిగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీలకు రాబోయే కాలంలో రాష్ట్రంలో మనుగడ ఉండదన్నారు.

## వల్లెంకుంటలో పోషణ్ పక్వాడ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని వల్లెంకుంట అంగన్వాడీ సెంటర్ లో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. నవ జాత శిశువులు పుట్టినపుడు వారికి ముర్రుపాలు తాగించడం వలన శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని, ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటు ప్రభుత్వం అందించే బాలామృతం అందించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ పసుల స్వప్న, ఆశా వర్కర్ ఉమ, అంగన్వాడీ ఆయా, గర్భిణీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

### జాతీయ విపత్తుగా గుర్తించి రూ.10వేల కోట్లు ప్రకటించాలి
### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల రాష్ట్రంలో కురిసిన తుఫాను వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరద బాధితులను కేంద్రం ఆదుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం వరద బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే వరద వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. భారీ వర్షాలు,వరదల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని,ప్రైవేటు ఆస్తులకు భారీ నష్టం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరదల వల్ల నష్టపోయిన వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా తుపాను వల్ల నష్టపోయిన ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రైతులను, నిరాశ్రయులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పది వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి వరద బాధితుల పక్షాన అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల భిక్షపతి, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, మండల కార్యదర్శి ఏశబోయిన శ్రీనివాస్, నాయకులు సారంగపాణి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, అనుకూరి అశోక్, ప్రణీత్ గౌడ్, గడ్డం రాజనర్సు, కండే నర్సయ్య, రొంటాల శ్యామ్, పూర్ణ చందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పౌరాణిక, చారిత్రక వేషధారణలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాత్రి నివాసితులు పౌరాణిక, చారిత్రక వేషధారణలతో భక్తులను ఆకట్టుకున్నారు. "పౌరాణిక్, ఐతియాసిక్ సంచలన్(రాంప్ వాక్)" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శివాజీ, వీర పాండ్య కట్టబ్రహ్మన్, అల్లూరి సీతారామరాజు, శ్రీకృష్ణదేవరాయలు, ప్రతాపరుద్రుడి సర్వ సైన్యాధ్యక్షుడు జనార్ధనుడు, స్వామి వివేకానంద, శ్రీరాముడు, శివుడు, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి పద్మిని, సత్యభామ, సరస్వతీదేవి, లక్ష్మీదేవి, పార్వతీదేవి, భద్రకాళి మాత, శారదా మాత వేషధారణలతో వేదికపైకి వచ్చి వ్యాఖ్యానం (డైలాగ్స్) చేస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రాజులుగా, రాణులుగా వేషధారణ వేసుకున్న వారు సభా ప్రాంగణానికి గుర్రం పైన రావడం సభికులను విశేషంగా ఆకర్షించింది. జీఎంఆర్ బృందావన్ అపార్ట్ మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు గోలి రవీందర్, ప్రధాన కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి, కోశాధికారి దొంగరి నవీన్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు. పోలీసు వారి సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతంగా నిమజ్జనం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలన్నారు. నిమజ్జనం అంతా ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. స్థానిక గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతంలో అందుబాటులో ఉంచామని, శోభాయాత్ర వెళ్ళేమార్గంలో ఇతర శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని, ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

# మెడ రక్తనాళానికి అరుదైన చికిత్స

### మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఘనత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన నల్లా రాజేందర్ (64 వయస్సు) అనే వ్యక్తికి మెడ రక్తనాళముకు అరుదైన సెట్టింగ్ నిర్వహించి వైద్యం చేసి వారి ప్రాణాలను కాపాడటం జరిగిందని, మెడికవర్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అనిరుధ్ దేశ్ పాండే తెలిపారు. గురువారం హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అనిరుధ్ దేశ్ పాండే మాట్లాడుతూ నల్లా రాజేందర్ కు తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వణుకు, అలసట, కంటి నొప్పితో పక్షవాతంకు సంబంధించిన లక్షణాలతో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి రావడం జరిగిందన్నారు. అతని లక్షణాలను పరీక్షించిన నేను మా డాక్టర్ సంజయ్ కరీంవార్ ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ వారి ఆధ్వర్యంలో వెంటనే మెదడుకు, మెడ రక్తనాళానికి ఎంఆర్ఐ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఎంఆర్ఐ పరీక్షించిన డాక్టర్ రోగి ఎడమ మెడ రక్తనాళం 80 -90 శాతం బ్లాక్ అయిందని వివరించారు. వెంటనే అతనికి కరోటెడ్ ధమని (అర్టరీ ) సెట్టింగ్ ద్వారా రక్త సరఫరా పునరావృతం అయ్యేలాగా చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించడం వరంగల్ లో ప్రథమంగా జరిగిందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఎటువంటి క్లిష్టతరమైన జబ్బులకైనా ఇప్పుడు వరంగల్ జిల్లాలో మెడికవర్ హాస్పిటల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలు అందుబాటులో కలవని వివరించారు. అనంతరం క్లస్టర్ హెడ్ సిద్దా రెడ్డి మాట్లాడుతూ "మా వైద్యుల నైపుణ్యంతో అధునాతన వైద్య సాంకేతికతలను కలపడం ద్వారా రోగులకు అసాధారణమైన సంరక్షణ అందించడమే మా లక్ష్యమన్నారు. ఈ విజయవంతమైన ప్రక్రియ మేము ఇక్కడ అందించే సేవల నాణ్యతకు నిదర్శనమన్నారు. అత్యాధునిక సమపాయాలు, పరికరాలు, 24x7 అనుభవజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్ లో ఇలాంటి ఎన్నో అరుదైన శస్త్ర చికిత్సలు చేయడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ హెడ్ నమ్రత, సెంటర్ హెడ్ డాక్టర్ ప్రమోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యం

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యశాల

**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రముఖ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్మెట్ట శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బీజేపీకి మరింత బలాన్ని ఇచ్చేందుకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలియజేశారు. అభివృద్ధి, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పని చేసే బీజేపీకి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి, పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరడం ప్రతి బీజేపీ నాయకుల, కార్యకర్తల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, సభ్యత్వ ప్రముఖ్ ఆర్పీ జయంతి లాల్, సభ్యత్వ సహ ప్రముఖ నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు దగ్గు విజయేందర్ రావు, సిరంగి సతీష్ కుమార్, పావుశెట్టి శ్రీనివాస్, దంచనాదుల సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షుడు నాగవెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, కోశాధికారి మంతెన సంతోష్ బూత్ అధ్యక్షులు సాదా మధుకర్, వీరేష్, బీరం రాజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో మహా అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ది కాశిబుగ్గ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజున వివిధ కూరగాయలతో వినాయకునికి శాకాంబరి రూపంలో అందంగా అలకరించి దీపాలంకరణ, నవగ్రహ ఆరాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజు నుంచి మహిళలు అత్యుత్సాహంతో ముందుకొచ్చి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెట్టు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు పోతు నాగిరెడ్డి, కార్యదర్శి బొల్లి గొడ్డు శ్రీధర్, కోశాధికారి, భేతి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు సామల వెంకట స్వామి, నర్సింగ్ గోజు నరసింగ చారి, గౌరిశెట్టి సంపత్, సవాయి శ్రీనివాస్, లింగం రవీందర్ రెడ్డి, గౌరవ సలహాదారులు శనిగరం సాంబయ్య, నామని రాజ్యమౌళి, కాలనీ అధ్యక్షుడు కంది రవీందర్ రెడ్డి, కార్యదర్శి రాయపురి కృష్ణమూర్తి నేతృత్వంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వైభోగంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

### బొడ్లాడలో..



**వరంగల్ వాయిస్, దంతాలపల్లి :** మండలంలోని బొడ్లాడ గ్రామ బీసీ కాలనిలోని గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి మండపం వద్ద బొడ్డుపెల్లి వెంకన్న, జెనిగల అశోక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మాదారబోయిన నాగన్న, సీనియర్ నాయకులు గుర్రాల సోమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జలగం వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పద్మాక్షిరోడ్డులో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షిరోడ్డు హనుమకొండ వద్ద భక్తాంజనేయ గజాన పరపతి సంఘం గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా రాచమల్ల సునీత రాజిరెడ్డి, సాయి చరణ్ రెడ్డి, అదితి రెడ్డి వారి కుటుంబం సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా పదో డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు తోట పవన్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్, కట్ల రఘు, కోశాధికారి పోలు లక్ష్మణ్, తోట ప్రకాష్, కనక రాములు, కట్ల దేవేందర్, తిరుపతి, కరుణాకర్, నరేందర్, ప్రమోదు, కట్ల రవీందర్, రాజమల్లు, గోదా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఆకుల సతీష్, 1000 మంది భక్తులు పాల్గొన్నారు.

### కొత్తవాడ పాత కూరగాయల మార్కెట్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొత్తవాడ పాత కూరగాయల మార్కెట్ వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కంచర్ల శివ కుమార్, భాషకర్ల హరిక్రీష్ణ పటేల్, వంగ గణేష్, కర్రె రవి, గవాస్కర్, అన్నదాన కార్యక్రమ దాత బిట్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మాజీ తహసీల్దార్ కోమిపై కేసు నమోదు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** అక్రమ భూ పట్టా చేసిన తహశీల్దార్ పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి తన పేరుపై ఉన్న భూమిని వేరే వాళ్ల పేరుపై పట్టా మార్పిడి చేశారని, వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశారు. పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు సర్వే నెం.185/7/1లో ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమి ఉందని, గతంలో తీసుకున్న క్రాఫ్ లోన్ కు సంబంధించి రుణమాఫీ కాలేదని, ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతులకు పీఎం కిసాన్ యోజన పథకం డబ్బులు రాలేదని స్థానిక బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించాడు. దాంతో వారు నీ పేరు పైన భూమి లేదని తెలిపారు. మీ భూమిని ఎవరికో అమ్ముకున్నారని, బ్యాంకులో తీసుకున్న క్రాప్ లోన్ డబ్బులు కట్టాల్సిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో ఖంగుతిన్న రైతు రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. రైతు బతికి ఉండగానే చనిపోయినట్లు ధ్రువీకరణ చేసిన తహసీల్దార్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో అజ్మీరా కోమి పర్వతగిరి తహసీల్దార్గా పనిచేశారు. ఈ క్రమంలో వడ్ల కొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు చెందిన ఎకరం 25 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన తన బంధువు ఎర్రం దూడయ్యకు అక్రమ పట్టాచేశారు. తాను బతికుండగానే చనిపోయినట్లు ధ్రువీకరించి, పట్టా చేసినందుకు అప్పటి తహసీల్దార్ కోమితో పాటు ఎర్రం దూడయ్య, సహకరించిన గ్రామస్తులు వెంకటేశ్వర్లు, రాజు, హప్సర్ పాషలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## యువత భక్తి భావం పెంపొందించుకోవాలి

### వాగ్దేవి విద్యా సంస్థల అధిపతి దేవేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేటి యువత చదువుతో పాటు భక్తి భావం పెంపొందించుకోవాలని వాగ్దేవి విద్యా సంస్థల అధిపతి చందుపట్ల దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం తన సతీమణి డాక్టర్ వాహిని దేవితో హనుమకొండ సాయిబాబా మందిరంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిర పూజారులు మణిశర్మ, చందులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో 41 మంది మహిళలు పాల్గొన్నారు. కళాకారుడు శివ( ఆర్ట్) ఆధ్వర్యంలో మొదటి బహుమతిగా వేములపల్లి లత, రెండవ బహుమతిగా రాచర్ల అరుణ, మూడో బహుమతిగా దేశభక్తుల హరిత, ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. వీరితోపాటు ఐదు కన్సోలేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి, గుండేటి నరేంద్ర కుమార్, మండల ఓంకార మూర్తి, గుల్లపల్లి రాజకుమార్, గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, బిట్ల చక్రపాణి, మాటేటి విద్యాసాగర్, వంగరి రాంప్రసాద్, మండల సురేష్, దుస్స కృష్ణ, దాసి శివకృష్ణ, మండల చంద్రశేఖర్, గాదె జగన్, పసునూటి శ్రీకాంత్, మామిడాల సతీష్, గాదె సతీష్,సిందం కృష, బండారి రాజేశ్వరరావు, కూరపాటి సతీష్, కాశిబుగ్గ వర్తక సంఘం కార్యవర్గ సభ్యులు, గణపతి ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## డాల్ఫిన్ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చిన్నారి మృతి

### వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆందోళన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ డాల్ఫిన్ చిల్డ్రన్ ఆస్పత్రిలో భూపాలపల్లి జిల్లా ఇస్సిపేటకు చెందిన జన్ను సాయి శ్రీ (6 ) మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే పాప మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ నెల 9న జ్వరంతో ఆస్పత్రిలో చిన్నారి సాయిశ్రీని చేర్పించారు. పాప ఆరోగ్యం బాగానే ఉందని, తొందరగానే కోలుకుంటుందని నమ్మిస్తూ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తమ పాప మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పరకాల :** మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు గురువారం పరకాల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ హాజరై వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళ యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం ఎంతో గర్వకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనను అందిస్తుదని అన్నారు. రజక సంఘం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకానంద సెంటర్ లో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి దార హిందూ భారతి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారి భారతదేశ ఔన్నత్యాన్ని, భారత దేశ సంస్కృతిని కించపరిచేలా మాట్లాడడం పరిపాటయిందన్నారు. విదేశీ గడ్డపై భారత దేశ ప్రతిష్టను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్న రాహుల్ గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే రాహుల్ గాంధీ వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఒక వైపు మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుంటే దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతిపక్ష నాయకుడిగా పేరొందిన రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారి ఇలా దేశ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడడం అలాగే భారత దేశ వ్యతిరేకులతో చర్చలు జరపడం వారితో కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఎంతవరకు సమంజసమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవ పెద్ద శశివర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ, జిల్లా కార్యదర్శి శ్రీను నాయక్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, మానుకోట రూరల్ మండల అధ్యక్షుడు మారగాని రాజు గౌడ్, నరేష్, మల్లం యశ్వంత్, రంజిత్ రెడ్డి, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రిషి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధానన్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈనెల 28న మహబూబాబాద్ జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో గురువారం జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులతో 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ పై జడ్జి మాట్లాడారు. జిల్లా కోర్టు పరిధిలోరి అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని, ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు. అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని, అదేవిధంగా లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని తెలిపారు. రాజీ రాజీచేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్క అని, అప్పుడు ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని సూచించారు. అదేవిధంగా ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారవుతారని ఈ సందర్భంగా జడ్జి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ తిరుపతిరావు, జిల్లా కోర్ట్ పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి సర్కిల్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు హాజరై లోక్ అదాలత్ లో పెద్దమొత్తంలో కేసులను రాజీచేసే ప్రయత్నం చేస్తామని అదనపు ఎస్పీ హామీ ఇస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## న్యూ శాయంపేట అభివృద్ధికి ప్రణాళికలు

### రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** పశ్చిమ నియోజవర్గంలో ఉన్న ప్రతి డివిజన్ లోని ఒక్కొక్క డివిజన్ క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారంవరంగల్ మేయర్ గుండు సుధారాణి ఉన్నతాధికారులతో కలిసి 31వ డివిజన్ న్యూ శాయంపేటలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం రాకముందు నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లో పాదయాత్ర చేసినప్పుడు నా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బందులను, కష్టాలను పరిష్కరించే దిశగా ఈ పర్యటన ఉంటుందని తెలియజేశారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల వెనుబడిన న్యూ శాయంపేటను అభివృద్ధి చేయడానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ)నుంచి, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా )నుంచి, సీడీఫ్ నుంచి దాదాపు రూ.2 కోట్ల నిధులను కేటాయించానని గుర్తు చేశారు. ఈ నిధులతో రోడ్లు, సైడ్ డ్రైనేజ్ వ్యవస్థను మరింత మెరుగు పరిచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అందరు సమిష్టి కృషితో అభివృద్ధిలో అందరు కలిసి కట్టుగా వారం రోజులలో ఇంటి ముందు నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. సుజిత్ నగర్ వార్డులో పర్యటించి కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. డివిజన్ పర్యటనలో భాగంగా న్యూ శాయంపేటకు చెందిన బి.యాదగిరి రూ.60,000, జి.సమ్మయ్య రూ.27,000, సీహెచ్. ప్రకాశం రూ.21,500, ఎస్.సాంబయ్య రూ.60,000లకు మొత్తంగా రూ.1,68,500ల సీఎం సహాయనిధి చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా .. అన్నదానం మిన్నా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14 వ డివిజన్ ఎస్సార్ నగర్ (పేపర్ వెంకన్న గల్లీలో) లో "శివపుత్ర గణేష్" అభివృద్ధి ఉత్సవ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "శివపుత్ర గణేష్" అభివృద్ధి ఉత్సవ కమిటీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న కందికట్ల, కార్యదర్శి వసుకుల బాబులు మాట్లాడుతూ "శివపుత్ర గణేష్" అభివృద్ధి ఉత్సవ కమిటీ అసోసియేషన్ ను ఏర్పాటు చేసిన మొదటి సారే "శివపుత్ర" గణేషుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి స్టానిక ప్రజలు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించారని అన్నారు. మొదటి సారిగా ఏర్పాటు చేసిన "శివపుత్ర గణేష్" విగ్రహాన్ని స్థానిక యువ కళాకారుడు వసుకుల క్రాంతి కుమార్ చేతుల మీదుగా విగ్రహం మహా అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగింది. తానే స్వయంగా విగ్రహానికి కావలసిన ముడి పదార్థాలను తీసుకువచ్చి రోజంతా కష్టపడి తయారు చేయడం జరిగిందనీ స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ ను స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న కందికట్ల, వసుకుల బాబు, అల్లె సంపత్, ఆకారపు రవి, సత్య నారాయణ, క్రాంతి కుమార్, మాదాసి శివ కృష్ణ, చిటికెల రమేష్, వసుకుల బాబా, దాసి కుమార్, ధర్మ చారి, లవన్ కుమార్ వసుకుల, తూఫాన్ సింగ్, మైదం రవి, ఇసంపెల్లి శ్రీకాంత్, మైదం బాబు, సాంబయ్య, కొత్తకొండ రాజు, దేవేందర్, పిల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## చేనేత కులాల బలోపేతానికి కృషి చేయాలి

### ఘనంగా వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రపంచంలోని వివిధ దేశాలలో నివసిస్తున్న చేనేత కులాల వ్యక్తులను సమైక్య పరచి పరస్పరం సహకరించుకొనుటకై వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ను అమెరికాలో ఏర్పాటు చేయడం జరిగింది. భారత దేశంలో నివసిస్తున్న వివిధ చేనేత కులాల వ్యక్తులను సమైక్య పరిచి సామాజికంగా ఆర్థికంగా పరస్పరం సహకరించుకొనుట కోసం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలోని వివిధ చేనేత కులాల సంఘాలను ఐక్యం చేసేందుకు గురువారం హైద్రాబాద్ కాచిగూడ సుందరనగర్ లోని భవసార క్షత్రియ భవనంలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సంయుక్తంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి బాసబత్తిని రాజేశం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ కర్నాటి అంజన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్, టీఆర్ పీఎస్ అధ్యక్షుడు వల్లకాటి రాజుకుమార్ ముఖ్య అతిథిగా ఏఐడబ్ల్యూఎఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మహేష్ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కులాలకు చట్ట సభలలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని, సామాజకంగా, ఆర్థికంగా చేనేత కులాల బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని అనేక మంది వక్తలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఉత్పత్తి చేసిన వస్త్రాలు మార్కెటింగ్ చేయుటకు సరైన యంత్రాంగం లేక చేనేత కులాలకు పని లేక ఆర్థిక ఇబ్బందులతో అనేక మంది చేనేత కార్మికులు అత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక జనాభా ఆధారపడిన వృత్తి చేనేత అని తెలిపారు. కాబట్టి, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అన్నీ రాజకీయ పార్టీలు చేనేత కులాలకు చట్ట సభలలో నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, చేనేతల ఆత్మహత్యల నివారణకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. లేకుంటే వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి తెలంగాణా రాష్ట్రంలోని వివిధ చేనేత సంఘాల నాయకులు, కార్మికులు హాజరయ్యారు. వివిధ చేనేత కులాల రాష్ట్ర అద్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, చేనేత ప్రముఖులు పాల్గొన్నారు. పాశికంటి లక్ష్మి నర్సయ్య (చేనేత కార్మిక సంఘం),ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బాసబత్తిని రాజేశం, జనరల్ సెక్రటరీ చోళ రాజేశ్వర్, కోశాధికారి గవ్వల శంకర్, కో ఆర్డినేటర్ గడ్డం వెంకటేశ్వర్లు, డాక్టర్ పీజీకే వెంకటేశ్వర్ రావు,వేముల బాలరాజు, రాపోలు జగన్, రాపోలు జ్ఞానే శ్వర్, బోద్యం లక్ష్మయ్య, పసలాది సబిత, వడ్డేపల్లి పరమేశ్, పిండి కూరప్రకాశ్, ఉమేష్ కుమార్, మల్లికార్జున్, పెండెం నాగార్జున, మాచర్ల రంగయ్య, లోక లక్ష్మిరాజం, వనం శాంతికుమార్, చికినే మహేందర్, దేవర కొండ వెంకటేశ్, కోమటి సత్యనారాయణ, కడవేర్లు నర్సింహులు, లోక లక్ష్మిల రాజం, వీరబత్తిని శంకర్, వీరబత్తిని అంబదాసు, సకినాల మల్లేశం, నీలకంటి సుజాత, గడిగె పద్మవేణి, బిట్ల అరుణ, వాసా సతీష్ కుమార్, నక్క కాశీనాథ్, సలా శంకర్ పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ హనుమకొండ, వరంగల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ భవాని సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రత్యేక అతిథిగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ముఖ్యఅతిథి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ భవాని సింగ్ మాట్లాడుతూ హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా లైఫ్ స్కిల్స్ లక్షంపై శ్రద్ధ పెట్టాలని తద్వారా ఉన్న స్థితికి రావాలన్నారు. ఈ ప్రోగ్రాంను 87 ఫీట్ల రెడ్ రిబ్బన్, 11 ఫీట్ల బ్లడ్ డ్రాప్ తో వినూత్నంగా ఆర్గనైజేషన్ చేసిన ఎన్ఎస్ఎస్ అధికారి కోడిమాల శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, స్టేట్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యువత కోసం, యువతలో మార్పు తీసుకువచ్చేందుకు, హెచ్ఐవీకి దూరంగా ఉండేందుకు నిర్వహించినట్లు తెలిపారు. చాపకింది నీరుల హెచ్ఐవీ ఇంకా ఉందని, గత సంవత్సర రికార్డుల ప్రకారం చూస్తే 11,000 కొత్త హెచ్ఐవీ పాజిటివ్ కేసులు నమోదయ్యాని ఆందోళన వ్యక్తం చపేశారు. ఇది చాలా ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలు, విలువలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. అలాగే కళాశాల సెక్రటరీ కం కరస్పాండెంట్ విజయకుమార్ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో ఏవీవీ ఎప్పుడు ముందుంటుందని, తమకు జాతీయ స్థాయిలో మంచి అవకాశం ఇచ్చినందుకు జిల్లా వైద్యాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ విజయేందర్ రెడ్డి, డిస్టిక్ మెడికల్ డీఎంహెచ్ఓ అడిషనల్ మదన్మోహన్, క్రేపాస్ ప్రసాద్, డెమో అశోక్ రెడ్డి, డీపీఎం మాధురి, కోడిమాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొలిమాల శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్, సంజీవ, జి.శ్రీనివాస్, వై.చండీశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలే, సీనియర్ వలంటీర్లు ఫయాజ్, శ్రీతేజ్, ఇతర వైద్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు జేడీ ఫౌండేషన్, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో టీ- షర్టులు పంపిణీ చేశారు. గురు వారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు టీ- షర్టులు అందజేశారు. ఈ సందర్భంగా కవితారెడ్డి మాట్లాడుతూ సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కలలను పిల్లలు సాకారం చేయాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని ఆమె సూచించారు. చెన్నారావుపేటలో స్వామి వివేకానందుడి విగ్రహం ఏర్పాటు, బస్టాండ్ల నిర్మాణంతో పాటు నర్సంపేట ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ తో కలిసి జేడీ ఫౌండేషన్ పనిచేస్తుందని ఈ సందర్భంగా కవితారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ మానుపాటి పాపమ్మ, హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్ణాకర్ గౌడ్, ముఖ్య సలహాదారులు మోతె ఇంద్రసేనారెడ్డి, సంయుక్త కార్యదర్శి సంకటి రాజేంద్ర ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, కిషోర్, ఉమాదేవి, పోలెపల్లి రవి, శ్రీనివాసరెడ్డి, అనుపమ, రజిని, పెండెం భాస్కర్, ఈదునూరి రవీందర్ రెడ్డి, సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు వద్దు.. గ్రామ అభివృద్ధి ముద్దు



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాకముందే గ్రామాలలో అభివృద్ధి బాటలు వేసేందుకు ప్రజలు సిద్ధామౌతున్నారు. మాకు అభివృద్దే ముఖ్యం అంటూ అగ్రిమెంట్ పేపర్లు రాసుకొని మరీ నాయకులను ఎంచుకుంటున్నారు. ఇదే తరహాలో కేసముద్రం మండలం బిచ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ తండా యువత కూడా తమ గ్రామస్థుల మనోగతాన్ని ఫ్లెక్సీలా రూపంలో వెలిబుచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడిగా రావాలి కాని, మద్యం బాటిళ్లు, డబ్బు కట్టల ఆశ చూపించి ఓట్లు దండుకునే నాయకుడు అవసరం లేదంటూ...” ఓటుకు నోటు వద్దు - అభివృద్దే ముద్దు “ అనే నినాదంతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో పయనించాలంటే తమ తండా నుంచి మార్పు రావాలనే ఉద్దేశంతోనే ఫ్లెక్సీని ఏర్పాటు చేశామని, ఎన్నుకునే వ్యక్తి నిజాయితీపరుడై ప్రజలకు సేవ చేసే వ్యక్తి రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ప్రలోభాలకు లోబడకుండా, అభివృద్ధిని ఆశించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్



**వరంగల్ వాయిస్, రేగొండ :** డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ప్రజలను కోరారు. గురువారం రేగొండ మండలం రూపురెడ్డికి పల్లి గ్రామంలో అనుమానిత డెంగీతో మృతి చెందిన మొగిలి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన డ్రై డే యాక్టివిటిస్ ను, గ్రామపంచాయతీలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం దోమలు వృద్ధి చెందడం, పెంట దిబ్బలపై వాలిన ఈగలు ఇంటిలోని ఆహారం పదార్థాలపై వాలడం, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడంతో సిజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని చెప్పారు. మండల కేంద్రంలోని గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్ చందన, సీహెచ్ఓ లింగారెడ్డి, ఏఎన్ఎంలు సుగుణ, కలాప్రియా, ఆశాలు లీలావతి, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విధుల పట్ల అశ్రద్ధ వహిస్తే సహించేది లేదన్నారు. గ్రామాలలో శానిటేషన్, త్రాగునీరు, స్ట్రీట్ లైట్స్ అంశాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, నడి కూడ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలతో చర్చించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ల విధులు, బాధ్యతలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గత సమావేశాలలో తీసుకున్న నిర్ణయాల అమలులో అధికారుల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు సేవ చేసే బాధ్యత ఉద్యోగుల సామాజిక బాధ్యత అని, ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే పనిచేసిన సంతృప్తి ఉంటుందని సూచించారు. మండల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. నడికూడ మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామాలలో ఎన్ని మొక్కలు నాటారని, వాటి నివేదికలు ఇవ్వాలన్నారు.

## కంజర్ల ఎలీషావ్వకు నీలి ఉద్యమ జోహార్లు

### ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ అభ్యుదయ భావాలతో తన కుమారులను ఉన్నత రంగంలో రాణించడానికి మార్గదర్శకత్వం వహించి దారి చూపిన గొప్ప మానవతావాది కంజర్ల ఏలిషావ్వకు ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ నీలి ఉద్యమ జోహార్లు, నివాళి అర్పించారు. పెద్దమ్మ గడ్డకు చెందిన డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్ తల్లి కంజర్ల ఎలిషా గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా గురువారం జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కళా నాయకులు నలిగంటి శరత్, గోల్కొండ బుచ్చన్న, రామంచ భరత్, భైరపాక ప్రశాంత్, మాదాసి సురేష్, రేలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 12 సెప్టెంబర్ 2024


# అవి నాకు దక్కలేదని బాధ పడలేదు

## చిత్రసీమలో నెపోటిజం..నిజమే



నెపోటిజం ఈ పదం సినిమా రంగంలో ఎక్కువగా వినిపిస్తుంటుంది. తమ సినిమా ప్రచారంలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నటులకు తరచూ దానిపై ప్రశ్న ఎదురవుతుంటుంది. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ దీనిపై స్పందించారు. ఎలాంటి సినీనేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, తన కెరీర్‌లో నెపోటిజం కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపారు. ఏ విషయం గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడే రకుల్.. బంధుప్రీతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పరిశ్రమలో నెపోటిజం ఉన్నమాట వాస్తవం. నేను దీని కారణంగా అవకాశాలు కోల్పోయాను. అవి నాకు దక్కలేదని బాధ పడలేదు. ఆ సినిమాలు నన్ను ఉద్దేశించినవి కాదని ముందుకుసాగాను. నా తండ్రి సైన్యంలో పనిచేసేవారు. ఆయన సలహాలు, అనుభవం నాకు ఎన్నో నేర్పాయి. చిన్నచిన్న వాటి గురించి ఆలోచించను. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం' అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు.

## యూరోప్‌లో రోమాన్స్



బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్, తమిళ డైరెక్టర్ ఏ.ఆర్.మురుగదాస్ కలయికలో తెరకెక్కుతోన్న చిత్రం 'సికందర్'. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్ కీలక పాత్రలు పోషిస్తుండగా.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దాదాపు రూ.400 కోట్ల బడ్జెట్‌తో సాజిద్ నడియాడ్‌వాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో నటించడానికి కాజల్ అగర్వాల్ ఓకే చెప్పిందని, ప్రస్తుతం ఆమె సెట్స్‌లోకి అడుగుపెట్టిందనేలా టాక్ వినబడుతోంది. ఇదిలా ఉంటే.. రెండు రొమాంటిక్ సాంగ్స్ షూట్ చేసే నిమిత్తం నేషనల్ క్రష్ రష్మిక మందన్నాతో కలిసి సల్మాన్ ఖాన్ యూరప్‌కు వెళ్తున్నారనేలా బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్త 'సికిందర్' సినిమాని వార్తలలో ఉంచుతూ, సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యేలా చేస్తోంది. సల్మాన్, రష్మికలపై రొమాంటిక్ సాంగ్స్‌ని యూరప్‌లో చిత్రీకరించేందుకు అన్నీ సిద్ధం చేశారని, టీమ్ ఇప్పటికే యూరప్ చేరుకుందనేలా బీటౌన్‌లో వినిపిస్తుంది. ఈ సాంగ్స్‌కి ఓ ప్రత్యేకత కూడా ఉండబోతుందట.





## ఓటిటిలోకి వచ్చేసిన మిస్టర్ బచ్చన్

ఎన్నో అంచనాల మధ్య గత నెల ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు వచ్చి బోర్లా పడిన చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఓటిటిలోకి వచ్చేసింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ మహారాజ రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. 2018లో అజయ్ దేవవ్‌గణ్ హీరోగా హిందీలో సూపర్ హిట్ అయిన రైడ్ చిత్రాన్ని కాస్త మార్పులు చేసి తెలుగులో రీమేక్ చేశారు. సినిమా షూటింగ్ ప్రారంభం నుంచి ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్లు, పాటలు, ప్రచార కార్యక్రమాలు సినిమాపై బాగా హైప్ తీసుకు రాగా థియేటర్లోకి వచ్చి తీవ్రంగా నిరాశ పర్చింది.

ఇప్పుడు ఈ సినిమా ఈ గురువారం నుంచి ఓటీటీలోకి వచ్చింది. కథ విషయానికి వస్తే.. ఓ నిజాయితీ అధికారి, అవినీతి ఎంపీ మధ్య జరిగే క్యాట్ అండ్ మౌస్ గేమ్ ఈ చిత్రం. రాజకీయంగా అందరినీ శాసించే క్రూరుడు, అధికారులని ఓ రేంజ్‌లో భయపెట్టే ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతి బాబు) ఇంటిపై నిజాయితీ గల అధికారి బచ్చన్ రైడ్‌కు వెళతాడు.ఈ క్రమంలో బచ్చన్ ఆ ఇంట్లో రైడ్ చేయగలిగాడా, అక్కడ అతనికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనేదే కథ. అదే సమయంలో తన ఊరిలో ఓ మార్వాడి అమ్మాయితో బచ్చన్ ప్రేమ వ్యవహారం, సత్య కామెడీ ట్రాక్ ఇంకా ఓ నాలుగైదు క్యారుకట్లు చుట్టూ సినిమా సాగుతుంది. ఇప్పుడీ సినిమా నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే.. సినిమా అంతా మొదటి నుంచి చివరి వరకు రవితేజ మయంగా కనిపిస్తుంది. ప్రేక్షకులు రవితేజను ఎలా చూడాలనుకుంటారో దర్శకుడు అలానే చూపించాడు కూడా. కానీ ఆయన క్యారెక్టర్ ముందు ఇతర పాత్రలన్నీ తేలిపోయాయి. ఉన్నంతలో భాగ్యశ్రీ అందం, అమాయకపు నటన, పాటల్లో ఒలకబోసిన గ్లామర్, డ్యాన్స్ పెద్ద ఎస్సెట్. ఆ తర్వాత సత్య కామెడీ ఫస్టాఫ్‌ను నిలబెట్టగా సినిమా మొత్తానికి మిక్కీ జే మేయర్ సంగీతం చాలా బలాన్ని చేకూర్చింది. సినిమా థియేటర్లలో చూడని వారు, ఎలాంటి అంచనాలు లేకుండా ఈ 'మిస్టర్ బచ్చన్' మూవీని ఒక్కసారి చూసేయవచ్చు.

# గణేష్ నిమజ్జనానికి సకల ఏర్పాట్లు

## ప్రదేశాలను పరిశీలించిన సీపీ, కలెక్టర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని ట్రై సిటీ పరిధిలో ఈ నెల 16న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య, వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ప్రకటించారు. గురువారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి గణేష్ ప్రతిమలు నిమజ్జనం జరిగే కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి చెరువులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సీపీ, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ముఖ్యంగా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్ దీపాల అలంకరణ, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటుపై సమీక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటలను జరుగకుండా భక్తి శ్రద్దలతో నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు తిరుమల్, జితేందర్ రెడ్డితో పాటు నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్తు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సాగాలి..



## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అధికారులు సమన్వయంతో, సకాలంలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జడ్పీ ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1.31 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్తులలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు జిల్లా పరిషత్ కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధులతోపాటు అధికారులు, సిబ్బందికి సంబంధించిన వివరాలు, వారి జీపీఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

### ఈవీఎం గోదాముల తనిఖీ..

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాముల్లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంల)ను కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతదేశపు కీర్తి, ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా విదేశాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం భారతీయ జనతా పార్టీ, వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం పరిధిలోని వరంగల్ చౌరస్తాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దుకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు. భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్ సమావేశం నిర్వహించడం దుర్మార్గంమన్నారు. అప్పుడు నెహ్రూ తర్వాత ఇందిరా ఇప్పుడు రాహుల్ ఎస్సీ, ఎస్టీ, బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తాను, తన పార్టీ సిద్ధమంటూ మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా రాహుల్ గాంధీ ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆయన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను గాయపరిచాయని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయటపడిందని ఆరోపించారు. బీజేపీ ఉన్నంతవరకు రిజర్వేషన్లను రద్దు చేయడం గాని, దేశభద్రతతో ఎవరైనా చెలగాటమాడటాన్ని అనుమతించదని గుర్తు చేశారు. రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. ఇలా హక్కుల కోసం రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.




# జర్నలిస్టులకు సన్మానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నిజాన్ని నిర్భయంగా పాఠకులకు అందిస్తూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన వరంగల్ వాయిస్ ఈవెనింగ్ దిన పత్రికకు మూల స్తంభాలుగా వ్యవహరిస్తున్న ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి సామల సూర్యప్రకాశ్, డెస్క్ ఇంచార్జి గోలి రవిలను రామన్నపేటలోని డాక్టర్ ఎ.రాజేంద్ర ప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. హనుమకొండలోని వరంగల్ వాయిస్ పత్రిక కార్యాలయానికి వచ్చిన ట్రస్ట్ సభ్యులు సీనియర్ జర్నలిస్టులను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ట్రస్టీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ వాయిస్ విజవంతంగా మూడు వసంతాలు పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పత్రిక మరిన్ని ఆకట్టుకునే కథనాలతో ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. వరంగల్ కీర్తిని దశదిశలా విస్తరించడంలో వరంగల్ వాయిస్ ప్రముఖ భూమిక పోసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రావణ్, కో–ఆర్డినేటర్ వారణాసి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళిలో అధికార దుర్వినియోగం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు గురువారం పలువురు ఫిర్యాదు చేశారు. భద్రకాళి దేవస్థానంలో భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంపాటు భక్తులను దూషించడం పరిపాటిగా జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొబ్బరికాయలు , పూలు అమ్మే టెండర్ దారుడు దేవాలయం నిర్ణయించిన రుసుము కంటే 200 శాతం అధికంగా వసూలు చేస్తున్నా ఈవో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అమ్మవారికి భక్తులు సమర్పించే చీరల్లో అతి ఖరీదైనవి తక్కువ రేటు కోడ్ చేస్తూ తమ అనుకూలులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి నాగరాజుగౌడ్, ఎన్.రాజు, సూరం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి కన్నుమూత

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఎం అగ్రనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరి తిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా గత నెల 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గురువారం సీతారాం ఏచూరి పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. దీంతో దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు. 1992 నుంచి ఆయన సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులుగా పని చేస్తున్నారు. 2005 నుంచి 2017 వరకు పార్లమెంటులో రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. ఆయన అకాల మృతి పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీఐ, సీపీఎం నాయకులతోపాటు వరంగల్ వాయిస్ యాజమాన్యం సంతాపం వ్యక్తం చేశారు.

### మంత్రి సురేఖ సంతాపం..

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపై అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడి నుంచి కమ్యూనిస్టు యోధుడిగా ఎదిగిన సీతారం ఏచూరి మరణం రాజకీయరంగానికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.